
# అడ్డం తిరిగిన కథ

కె.యస్.వి. నరసింహం



"వొదినా!.... బంగారమ్మొదినా."

"(ఎవరూ!.... పక్కింటి భాగ్యమ్మలా ఉందే! ఎన్నడూలేంది కొత్తగా రసెట్టి వినొస్తోందేమిటి చెప్మా!.... ఏదో తిరకాసు ఉండి ఉండాలి) ఓ! నువ్వేనా భాగ్యమ్మా! రా! రా! రాక రాక చాలా కాలానికొచ్చావు....దారి దప్పలేదుగదా"

"చమత్కారమంటే ఇదే ఒదినా! ఈ

పక్క ఇంట్లో వుండి దారితప్పి రావడమేమిటి రెండిళ్ళమధ్యా గోడయినా ఉండగానీ.... మా మనమూ వాహాజే కాదుటమ్మా"

"(ఎంత రాణీతనం నేర్చావే తల్లి, చక్కగా పూసుకొస్తున్నావు) ఇహ! అంతే కాదుటమ్మా మరి.... కానయితే ఎప్పుడూ యిటు వేపు అడుగుపెట్టనిదానివి యివ్వాళింత హఠాత్తుగా వచ్చేశావేమిటాని ఆశ్చర్యపోతున్నా!"

"ఏమిటో వదినా! ఆయనపోయి నాలుగేళ్ళవుతోందా.... అప్పటినుంచీ యిల్లు కలాలంటేనే ఏదో యిబ్బందిగా ఉంది. అందునా యింటికి మరొకళ్ళు లేదాయె... ఏ స్వరాజ్యమొకటి కుతుకమీదకత్తిలా క్షణం తీరిక దొరకదనుకో!.... అన్నట్టు అన్నగారేరీ?"

"ఆయన సంగతి కొత్తగా అడిగేదేమిటమ్మా! .. తెల్లారగట్లే పొలం వెళ్ళిపోయారు. (ఇంతకీ నువ్వెందుకు దాపరించావో అఘోరించవేం ఎంతకీ?")

"అవును వదినా! అంతే! కాదనుకున్నా. ఏవవుతుందా....మా ఆయన పోయాక ఆ గొడవలన్నీ నామీద పడ్డాయి ఇదుగో చూస్తున్నావుగా.... నేను రోజు రోజుకి నీరసించి పోతున్నాను.

"ఆ అబ్బాయి పట్నంనుండి రాలేదా"

"అబ్బాయి మాకేం గాని.... నువ్వు మాత్రం నిజంగా పూచికపుల్లలా అయిపోతున్నావు భాగ్యమ్మా! ఆరేళ్ళప్పటికీ యిప్పటికీ పోలికలే లేవంటే నమ్ము! (నమ్మ పోలికలే లేవు అప్పుడు పడలాకగుండేదానివి. యిప్పుడు రుబ్బురాయిలా తయారయ్యావు")

"ఏం ఇకితే వొదినా! యీ పండిలా రాలిపోవలసిందే కదా! నీ గాని అబ్బాయి సుందరం బస్సీ నుంచి రాలేదా?"

"లేదమ్మా! ఇంకా రాలేదు. మరో నాలుగైదు రోజుల్లో పరీక్షలైపోతాయి, వస్తాను' అని రాశాడు.

"ఏం చదువులో నమ్మా! మీ అబ్బాయి నిమాసే నాకూ ఎంతో అపేక్షనుకో, ఇంత లేతవయసులో అంత పెద్ద చదువులు చదివే వాళ్ళి మరొకళ్ళి మనూరు మొత్తంమిదా చూపెట్టు- చూదాం!"

"(ఏమిటో గొంతుకింద పెట్టుకునే వచ్చినట్టున్నావే-) ఏమిటి భాగ్యమ్మా! వాడి చదువా! రామ రామ! పోయినేడు అత్తెసరు మార్కులతో పాసయ్యాడు- ఇది కడసటియేడోదీ అ- ఏం చేస్తాడో ఏమిటో?"

"ఏం చేస్తాడేమిటి వొదినా-మీ పిచ్చిగాని వస్తున పాసవుతాడు సుందరం సంగతి నాకు తెలీదా పదేళ్ళ వయసులో "అత్తయ్యా! అత్తయ్యా?" అంటూ నా వెంట తిరిగేవాడు ఎంత బుద్ధిమంతుడని"

"(ఏమిటింతగా పొగుడుతున్నావు? వ్యవహారం పెద్దదిగా వుందే) అవునొను నేనుమాత్రం మరిచానా ఏమిటి! ఇంట్లో కూచున్న మూలనుండి ఎప్పుడూ లేచేవాడు కాకపోయినా వాడు మీ కొంగట్టుకుని తిరుగుతూ ఉండటం నాకు బాగా గుర్తే!"

"సుందరానికి నేనంటే ఎంతో ప్రీతి వొదినా! ఇంట్లో కాస్తునే రెండు మూడు సున్నుండలు పెట్టించుకుని తినేవాడు".

"(మా యింట్లో వాడికామాత్రం పెట్ట లేకపోయామా) అం అంతేలే పొరుగింటి పుల్లకూర రుచికదూ"

తిని "స్వరాజ్య మేది తయ్యా" అనే వాడు వెర్రాయన అందంటే వాడికెంత స్వతంత్రమని—" పెంటో ఆడుకుంటుందయ్యా అని అంటే" "అదేమిటి—నేను రాకుండా అదెల్లా ఆడుకుంటుం—దీ" అని పరిగెత్తే వాడు...

"(అమ్మో పెద్దఘటుకానే వచ్చావ్. ఇప్పుడిప్పుడు నాకంతా అర్థమౌతోంది")

"మా స్వరాజ్యం మాటమాత్రం నేను దాచిపెడతానా వొదినా! 'సుందరం బావ— సుందరం బావ అంటూ ఎప్పుడూ పూసుగు తిరిగేది కదూ!"

కానీ వేతల్లి! ఇంతగా కోసుకున్నదెందుకు నాకిప్పుడర్థమైపోయింది)

"చిన్నప్పుడె నా దగ్గరకొకమారొచ్చి రహస్యంగా 'సుందరం బావనెవరు పెళ్ళాడతారమ్మా!'" అంది స్వరాజ్యమేనా అలా అడుగుతున్నదీ అనినేను ఆశ్చర్య పడి చూశాను, అదెంత సిగ్గుపడిపోయిందనీ.... ఎంతయినా పసిమనసులు అంతు పట్టవులే వొదినా!"

("...........")

"అబ్బాయి సుందరం చదువు యీ ఏటితో ముగుస్తున్నమాటేగా!"

"ఏమిటోనమ్మా! ఆ గొడవలన్నీ యీకీ వాడికీను ఆయనకొద్దు, మధ్య నా ప్రమేయం లేదు, వాడికింకా చదవాలనిఉందట ఆయనా ఇంకా పైకి చదవమన్నారు."

"అంతే తేలే వొదినా.... చదువుకు

భార్య: "ఈ రేడియో లో మంచి కార్యక్రమాలేమీ రావు. ఉత్తి డొక్కు ఎప్పుడూ గుర్రుమంటూ వుంటుంది. నాకో కోపమొస్తే..."

భర్త: "నీకు కోపమొచ్చి బ్రదలుకొడతావని తెలిసే డొక్కు రేడియోకొన్నానే"!

—టి ఎస్. మోహన్ బాబు. సోమల.

అంతంత అంటూ ఉంటుందా ఏమిటి? నా వెర్రిగాని.... అందునా మగాడు కాస్త నెమ్మదిగానయినా జీతాలిస్తే చదువుకో వచ్చు. అయినా పెళ్ళిళ్ళు చదువులకేమడ్డ మౌతాయి—యీ కాలంలో?"

"(ఊ.... వచ్చేశావ్.... దాటిపోతున్నావ్)"

"చక్కా కాపరం చేసుకుంటూ ఐ సీ లోనే ఉండి చదువుకుంటారు"

("..........")

"ఏమంటావొదినా?"

"(నీ బొంద) అనేందుకేముంది! ఇంతకీ నువ్వడుగుతున్నది సుందరం మాటేనా?

"మరేం! త్వరగా పెళ్ళి ముచ్చట అయిందనిపిస్తే నికమాడా కాస్త మనసుకు విశ్రాంతిగా ఉండదా వదినా?"

"(ఎందుకూడదూ? ఉంటుంది) కాని పిల్ల దొరకాలి. మా వాడికి నచ్చాలి.... ఇంతా అయ్యేసరికి రెండు మూడేళ్ళు పడవూ?"

"వొదినా....హావ్వా.... ఎంత చమత్కారం నేర్చినా ఇంత ఘాటుగా ఉండకూడదమ్మోయ్! హహ్హా... మా స్వరాజ్యం చిన్నప్పుడు బుగ్గ గిల్లి "ఏమే కోడలు పిల్లా—మా వాడు నచ్చాడా" అన్నప్పుడే మనకు కలిసిపోయిందమ్మోయ్.... ఇంక కొత్తగా సంబంధాలు చూసేదేముంటి...."

"(ఓసి పీనుగా! ఇప్పటికైనా కక్కావు. నీకో సరైన దెబ్బ పడాలి) అదేమిటి భాగ్యమ్మా ఇలా అంటావేమిటి మీ స్వరాజ్యాన్ని కరణంగారబ్బాయి కిచ్చి చెయ్యాలనుకున్నారు! .... (అబ్బ! దీని మొహం ఎంతలా తెల్లబోతోంది.)"

"ఏం వొదినా అన్నదీ .... వాళ్ళకోటి సరదా! మేమేమయినా తగ్గిపోయామా!"

("పోతావే....పోతావు.... నిన్నింకా తగ్గించేస్తానుండు) ఒహారనేదేమిటమ్మా ....స్వరాజ్యం సిళ్ళ వంకబెట్టి ఏటికెళ్ళినట్టు వెళ్ళి కరణంగారబ్బాయితో తోటంతా తిరగడం కళ్ళారా చూసిన వాళ్ళందరూ చెప్పగా నేనూ విన్నాను (చచ్చావు.... శనిమొహం.. ఇంక నోరెలా మెదుపుతావు?)

"లోకులు కాకులు గదా వొదినా! మనం వాళ్ళ మాటల్ని లెక్కచేస్తామా. మా స్వరాజ్యం ఏనాడూ గడప కూడా


Grams: "JAIJAWAN" Phone: 77917

**Jai Jawan Fertilizers Corporation**

WHOLESALE DEALERS IN FERTILIZERS

5-7-12, Tarapet ... VIJAYAWADA-1

దాటి ఎరగదు. దాని మీద అపనిందలు వేసినవాళ్ళు మాత్రం ఏం బావుకుంటారు?"

"స్వారాజ్యాన్ని చూస్తుంటే నాకూ జాలేస్తుంది గాని .... ఏం చెయ్యను భాగ్యమ్మా.. మా సుందరానికి బస్తీ సమ్మంధం చూశాలంటున్నారాయన. ఏంటయినా చదువుకున్నవాడు చదువుకున్నదాన్ని చేసుకోక గుడిగవ్వనొకదాన్ని ఎలా చేసుకుంటాడు చెప్పు (ఆహా! నీ మొహం ఇప్పుడు ముంతలా ముడుచుకుపోయింది!)

"అంతేనంటావా వొదినా! రాజ్యాన్ని సుందరానికిచ్చి చేసుకోనంటావా?"

"చేసుకోవడానికీ చేసుకోకపోవడానికీ మనమెవరమమ్మా! అంతా ఆ పైవాడి ఇష్టం కదూ! ఐనా .... స్వరాజ్యానికేం తక్కువ? కుందనపు బొమ్మలా ఉంది. ఎన్ని సమ్మంధాలు రావనీ...."

"సమ్మంధాలా? నీకు తెలీనిదేముంది వొదినా! నేనా ఆడదాన్ని. ఎక్కడని తిరగను—ఏమని వెతకను? ఇన్ని దినాలుగా ఒకింటివాళ్ళలా ఉంటున్నాం .... ఇప్పుడిలా మరింత దగ్గరైపోతే....."

"ఎలాగమ్మా! దేనికైనా 'రాత' అంటూ ఉండాలిగా మరి!"

"ఎలాగో మీ ఆయనతో చెప్పి చూడవమ్మా! అన్నయ్యకి కూడా తెలీనిదేమీ కాదు పిల్ల మంచిది. కుటుంబం సాంప్రదాయమైనది,"

"(సాంప్రదాయాలూ, వెధవ పట్టింపులూను) అదెలా వీలవుతుందమ్మా! భాగ్యమ్మా నేనోటి చెబుతాను మరోలా అనుకోకు. ....సుందరమెక్కడ? స్వరాజ్యమెక్కడ? అత్యాశ ఎంతో కీడమ్మా. మరచిపోకు."

"అంతేనంటావా వొదినా?"

"(ఇంకా ఒదినా ఏమిటి) అంతా మన చేతుల్లో లేదు కదుటమ్మా...."

"హూఁ సరే. దాన్నెత్తిన ఎలా రాసి వుంటే అలా జరుగుతుంది. వెళ్ళొస్తా వొదినా...."

("అబ్బ. జలగలా పట్టుకున్నావు, ఇప్పటికేనా ఒదిలావు) మంచిదమ్మా.

## 2

"అయితే నువ్వీ సంమంధానికి ఒప్పుకోవడంలేదన్నమాట."

అవును నాన్నా!

ఎందుచేత?

.... .... .... ....

మాటాడవేంరా?

ఆ పిల్ల బాగులేదు.

అంటే?

అందంగా లేదు

కేవలం అందుకోసమే వద్దంటున్నావా?

కాదు. ఎన్నో కారణాలున్నాయి. కాని వద్దని చెప్పడానికి ఇదొక్కటి ఐనా చాలు.

"ఇంకా ఏమేం కారణాలున్నాయి?

చెప్పాలా?

తప్పదు. చెప్పు!

అందంగా లేదన్నమాట అటుంచి,

ఒకటి: వాళ్ళకి బాగా డబ్బుంది రెండు: ఆవిడ కూడా చదువుకుంది. మూడు: ఇది బస్తీ సమ్మంధం, నాలుగు....

తెలివుండే మాట్లాడుతున్నావా ?

తెలివిగానే మాట్లాడుతున్నాను. డబ్బు మురుగుతున్న కుటుంబంలోంచి వచ్చే పిల్ల నన్ను గౌరవించదు, తన డబ్బు మచ్చుమందుకి నన్ను నేను మరిచిపోవా లనుకుంటుంది. తన కాళ్ళదగ్గరే బ్రతకా లనుకుంటుంది. ఇక చదువుకున్న ఆడ పిల్లల విషయం మీకు నేను చెప్పాలా నాన్నా ! .... మీరు రోజూ చూస్తూనే వుంటారు.

బాబోయ్! ఆపరా! ఆపు! నాకు తల తిరుగుతోంది ..ఏమేవ్! ఎక్కడున్నావ్! తొరగా తగలడు....

నేనిక్కడే ఉంది అంతా వింటున్నానండీ !

విన్నావా! చూశావా సుపుత్రుని నిర్వాకం, వీడు ఈ సమ్మంధాన్నే కాదు, ఏ డబ్బున్న పిల్లనీ, చదువుకున్నపిల్లనీ చేసుకునేటు లేదు

ఎందుకండీ అలా అరుస్తారు కాస్త గొంతు తగ్గించుకోలేరూ?

గొంతేముంటే.... అబ్బాయి కట్నంమీద ఆసేపోయింది ఎంత డబ్బుపోసి చదివించేను....

నేనైనా చెప్పి చూస్తానుండండి, అబ్బాయి సుందరం!

అమ్మా! నువ్వూ నన్నర్థం చేసుకో లేదూ....

ఇంతకన్నా ఇంకా ఏమర్థం చేసుకో వాలి? నీ చదువు కోసం మీ నాన్నగారు పెట్టిన డబ్బు ఆయన మళ్ళీ ఎలా తెచ్చు

ఇప్పుడేమైపోయిందమ్మా !

ఇంకా ఏం కావాలి ? నువ్వు ఆ సమ్మంధం వొద్దని చెప్పేసి ఏ పల్లెటూరిపిల్లో నీను పవిహాయమేం కట్నం ఎలా తెగిలము?....

అమ్మా !

నా మాట వినవా....!

వింటానమ్మా! వింటాను ! ముందు నా మాట విను నేనేమన్నాను? చదువు కున్న పిల్లా, ఆ సీ వాతావరణంలో పెరిగిన పిల్లా నన్ను డబ్బుతో కొనే పిల్లా వొద్దన్నాను అంతమాత్రాన నేను కట్నా లవీ వద్దాన్నానని ఎలా అనుకున్నారు ? పల్లెటూళ్ళలో పెరిగిన పిల్లయితే — ఆలోచించమ్మా—నీకు అణిగి మణిగిసమాధానాలు చెబుతుంది, అలాంటివాళ్ళెవరూ లేరనేనా? చదువుకున్న కోడలు నీ మీద పెత్తనం చెలాయించడానికే గాని నీకు నాకూ ఇంత వండిపెట్టగలుగుతుందను కున్నావా?

అయితే పల్లెటూరి సమ్మంధాలలో మనకి తగినవాళ్ళు దొరకదు? నాకేమో అలాంటివాళ్ళెవరూ కనబడటం లేదు.

అమ్మా !

ఏమిటి? ఏమిట్రా అబ్బాయీ....

మరేం అమ్మా! నీకు మనూళ్ళోనూ ఎవరూ కనిపించలేదూ?

లేదు, కాని అదేమిట్రా అలా అయిపోతావు ? ఊహుం.... మనసులో మాటేమిటో చెప్పెయ్యి మరి.

చెప్పనా! మరేం అమ్మా పక్కింటి స్వరాజ్యం ని కోడలెందుకు కాకూడదు?

స్వ....రా....జ్య....మా?

ఏమిటమ్మా అలా చూస్తావు?

ఆ పిల్లలో నీకేం సుగుణం కనిపించిందిరా? ఎర్రగా, బుర్రగా అయితే ఉందిగానీ వాళ్ళకే మాస్తిపాస్తులున్నాయని?

అదేమిటమ్మా! మొన్న మొన్న వాళ్ళ నాన్న చనిపోయేసరికి అతను కడుతూన్న యిన్సూరెన్సు పాలసీ పదిహేనువేలూ వచ్చాయి, పదెకరాలపొలం సాగవుతోంది స్వంత యిల్లుంది బ్యాంకులో అంతో ఇంతో ఉండే ఉంటుంది. ఇంతకన్నా ఆస్తి ఏంకావాలి....స్వరాజ్య మొకటే కూతురు ఆ సంతా ఆమెదేగా,

నిజమేరా అబ్బాయీ! నేనాలోచించనే లేదూ. వారం రోజుల క్రితం భాగ్యమ్మ వొచ్చి నీ విషయమే అడిగి వెళ్ళింది వీలుపడదంతొందరపడి చెప్పేశాను

అమ్మా! స్వరాజ్యమంటే....నాకెంతో ఇష్టమమ్మా! చేసుకుంటే ఆ పిల్లనే చేసుకోవాలనుంది నువ్వే ఆలోచించు. అదీగాక యింటిపనన్నీ చేసుకుపోగలదు బుద్ధిగా ఉండిపోతుంది"

"నువ్వింత ప్రయోజకుడివెలా అయ్యావురా సుందరం! ఏమండోయ్ అలా వాసాలు లెక్కపెడుతున్నారేమిటి? విన్నారా!"

"విన్నాను.... విన్నాను.... వాడికింత ప్రయోజకత్వం ఎలా వచ్చిందో గాని నువ్వు సూత్రం తొందరపడ్డావు భాగ్యమ్మ"...

"అదేనండీ నాకూ బాధగా వుంది. ఐనా ఫర్వాలేదులెండి.... చల్లగా విషయం కదుపుతాను. ఎలాగయినా యీ సమ్మంధం చేసేసుకుందాం ఏమంటారు"

"ఏమంటాను? వంటొచ్చిన కోడలొచ్చి వంటింటికెర నీకు తప్పునుగాక! అని దీవిస్తున్నాను...."

"మీ ధోరణి చూస్తుంటే అప్పుడే మనవడికి ఉయ్యాల అటకమించి దింపేటున్నారు. అరె.... పొయ్యిమీద పప్పు మాడిపోతున్నట్టుంది"....

## 3

"భాగ్యమ్మొదినా!"


"ఎవరూ? అరరే ...బంగారమ్మే.... రావమ్మా! రారా! ఇలా కూచో! నువ్విలా వస్తావని నేనూహించనే లేదమ్మోయ్"

"తప్పుతుందా వొదినా! ఇలు వెలిగించే దీపం కోసం ఇల్లిల్లు వెదికినా తప్పు లేదుగా! అన్నట్టు నా స్వరాజ్యమేదీ"

"పెరట్లో బట్టలారేస్తోంది గానీ.... ఇల్లు వెలిగించే దీపం అంటున్నావు?"

"భలేదానివి వొదినా! ఆమాత్రం తెలియకే అడిగావూ? నా నోట వినాలనికదూ ఐనా స్వరాజ్యాన్ని చూస్తే నాకు కళ్ళలో పెట్టుకోవాలనిపిస్తుందమ్మా! ఎన్ని కుందనపు బొమ్మలయినా, చందనపు బొమ్మలైనా అమ్మాయితో పోల్చగలమా రేపొద్దున స్వరాజ్యాన్ని చిదిమి దీపం పెట్టుకోవాలి...."

"ఏమిటొదినా అలా చూస్తూండిపోయావు? వింతగా వుందా? అవును మరీ...."




నిన్న మా అబ్బాయికి ఇరవైవేల కట్నం తెచ్చే పిల్లసమ్మందం కుదర్చాలనిచూస్తా దితె .... అబ్బాయేమన్నాడో తెలుసా?"

"ఏమన్నాడేమిటి ,"

"ఏమంటాడేమిటీ? కురగన్న ... చిన్నప్పట్నించి అత్తయ్యా! అత్తయ్యా! అంటూ నీ వెంట తిరిగే వాడా అత్తయ్య పెడితే గాని తిన్ను అంటూ మీ యింట్లో సున్నుండలు తినే వాడా, పొద్దస్తమానమూ స్వరాజ్యం తోటిదే లోకంగా తిరిగేవాడా- యివాళ కాలేజీలో చదువు చదివాడని అవన్నీ మరిచి పోగలడా!"

"ఇంతకీ ఏమన్నాడో!"

"ఏమంటాడూ! వాడంతా ఒక వెర్రి మాలోకం! తెచ్చిన సమ్మంధం చేసుకో నని కుండ బద్దలుకొట్టినట్లు చెప్పేశాడు. చదువుకున్న పిల్ల, కొండంత ఆస్తి, పరపతి- ఊహుఁ అవేమీ అక్కర్లేదట వాడికి. అయినా మనమిలా అనుకుంటామే గాని ఎంతయినా పసి మనసులు, మనకంటుబట్టవులే వాదినా!"

"ఆ....!"

"అంతేకదుటమ్మా! చిన్నప్పటి చిలిపి చేతలెలా మరిచిపోతాడు చెప్పు. అలాగే అబ్బాయి మనసులో వేళ్ళు తన్నుకున్నాయి తీరా మనసులో మాట కాస్తా నా చెవిలో వేసేసరికి నిజమా కలా అని ఆశ్చర్యపోయాననుకో."

"ఏమన్నాడూ? నా దగ్గరికొచ్చి....

వింటున్నావా.... నా దగ్గరికొచ్చి

"అమ్మా! నారీషోకీల్లో బస్తీ సమ్మంధం వొద్దు" అన్నాడు. మరెవర్ని చేసుకుంటావురా అన్నాను. "స్వరాజ్యాన్నే" అన్నాడు. విన్నావా వాడివా వాడే కావాలనుకున్నప్పుడు కాదనడానికి.... ఉహు అసలు నేనెందుకు కాదంటానూ. అన్నీ అంతా నా అదృష్టమే లేవోడినా! స్వరాజ్యం సాక్షాత్తు లక్ష్మీదేవిలా యింట్లో దీపం వెలిగిస్తానంటే ఏ కొడుకును కన్నతల్లి వద్దంటుంది. ఆ అపరంజి బొమ్మను పువ్వుల్లో పెట్టుకోరూ"....

బంగారమ్మా!

"ఏమిటోదినా ?"

దేనికైనా రాతంటూ ఉండాలంటారు. నిజమే నేమో.

కాదుటమ్మా మరీ! ఇలా కూతుర్నొచల్లని ఇంట్లో పెట్టగలవని నువ్వూ, లక్ష్మిలాంటి కోడలే యింట్లో తిరుగాడుతుందని నేనూ అనుకున్నామా? అంతా పెద్దాడి ఇచ్చ!

అయ్యో! బంగారమ్మా! నే చెబుతున్నదదికాదమ్మా!

ఏదికాదు వదినమ్మా; స్వరాజ్యాన్ని నా చేతుల్లో పెట్టేస్తే నువ్విక నిశ్చింతగా ఉండిపోవడమేగా. నాకు మాత్రం ఏ బరువులుంటాయి గనక? హాయిగా కృష్ణారామా! అనుకుంటూ ఉండిపోదా మిద్దరమూ!

కాదమ్మా కాదు? అదికాదు నే చెబుతున్నది?

మరేమిటో... నా ?

ఎలా చెప్పను?.... మా స్వరాజ్యానికి వేరే సంబంధం కుదిరిపోతోంది!

వేరే సంబంధమా ?

అవునమ్మా! వారం రోజుల క్రితం విన్నదిగాను స్వరాజ్యాన్ని సుందరానికి తీసుకోనన్నావు దేవుని దయో ఏమో మరునటిరోజే శాస్త్రులుగారు బస్తీ సంబంధం తెచ్చారు, అబ్బాయి ఎమ్మే పాసై లెక్చరరుగా ఉన్నాట్ట. కట్నం ఏమి అక్కర్లేదన్నారు గంటలమీద కుదిరిపోయింది. వచ్చేనెల్లోనే ముహూర్తం కూడా నిశ్చయమైపోయింది.

భాగ్యమ్మా.

ఏం చెయ్యను బంగారమ్మా. నువ్వయినా ముందే చెప్పి వుండవలసింది, ఇప్పుడేమనుకుని ఏం లాభం?

అంతేనంటావా ?

అంతా మన చేతుల్లో లేదు కదమ్మా! శుభలేక రావడం మా ఇంటిమంచిపోదు, తరువాత శుభలేక పంపుతాను

సరే.... అలాగే! వెళ్ళొస్తాను.

మంచిదమ్మా!